## ఎత్తిపోతల పంపులను పరిశీలించిన మండల టిడిపి నాయకుడు జి వెంకట్రామిరెడ్డి



నందవరం,శివసూర్య,జూలై 4:సోమల గూడూరు రైతుల కోసం వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతుల విన్నపంను విని నది తీరంలో ఉన్న సాగునీటి ఎత్తిపోతల పంపులను జి



వెంకటరామిరెడ్డి అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆయన వెంట వచ్చిన రైతులకు ధైర్యం చెప్పి పంటలు ఎండిపోకుండా ఎమ్మెల్యే బీవీ జనాశ్వర్ రెడ్డి తెలియజేసి ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని రైతులకు తెలిపారు. మరి కొన్ని రోజుల్లోనే రైతుల పంటల కోసం సాగునీరును అందిస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటి సి నరసింహులు, కడియాల పెద్దయ్య, మునుస్వామి, తెలుగు వీరేష్, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం
## కూటమి ప్రభుత్వం రైతులుకు తోడు
## --బాధిత రైతుకు లక్ష రూపాయల చేయూత



మంత్రాలయం,శివసూర్య, జూలై 4:మంత్రాలయం ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతన్నలకు కూటమి సర్కారు అండగా ఉంటుందని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి స్పష్టం చేశారు.శనివారం ఈ సందర్భంగా మంత్రాలయం మండల కేంద్రం కు చెందిన రైతు కురవ సురేష్ ఏరువాక పర్వదినాన ఎద్దులు నదిలో కొట్టుకుపోయి చనిపోయాయి.రాష్ట్ర సీఎం చంద్రబాబు ఆదేశాలతో ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం మంజూరు చేసింది.ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర కలిసి బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. రైతుల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జనార్దన్ రావు,వీఆర్వో భీమన్న గౌడ్, టౌన్ అధ్యక్షులు వరదరాజులు, సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప, ఎంపీటీసీ వెంకటేష్,పవన్, నరసింహ, రాఘవేంద్ర,తదితరులు ఉన్నారు.

## కడప స్టీల్ ప్లాంట్‌పై వైసీపీ ప్రభుత్వ మోసాన్ని ఎండగట్టిన మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి



మంత్రాలయం,శివసూర్య, జూలై 4:మంత్రాలయం రాయలసీమ ప్రజల చిరకాల స్వప్నం కడప స్టీల్ ప్లాంట్ విషయంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి ధ్వజమెత్తారు.మంత్రాలయం టౌన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన, 2018 నవంబర్ 27న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరిగిందని గుర్తు చేశారు. రూ.18,000 కోట్ల పెట్టుబడితో, ఏడాదికి 3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు కావాల్సిన ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించాల్సి ఉందన్నారు. వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు గత టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పలుమార్లు శంకుస్థాపనలు చేసినా ఒక్క అడుగు ముందుకు వేయలేదని, ఎన్నికల సమయంలో మాత్రమే కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు.కడప స్టీల్ ప్లాంట్ రాకపోవడంతో రాయలసీమకు రావాల్సిన భారీ పరిశ్రమలు, యువతకు లభించాల్సిన వేల ఉద్యోగాలు చేజారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కడప జిల్లాలో గనుల కేటాయింపులు, భూముల వ్యవహారాల్లో అనేక అక్రమాలు జరిగాయని, ప్రజల ఆస్తులు కొందరి ప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు.రాయలసీమ అభివృద్ధికి కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేయడం తప్పనిసరి అని, యువతకు ఉపాధి కల్పించే దిశగా టీడీపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. వైసీపీ మోసాలను ప్రజల ముందు బయటపెట్టి, రాయలసీమ హక్కుల కోసం పోరాటం ఆపబోమని హెచ్చరించారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ వరదరాజులు, ఎంపీటీసీ వేంకటేష్, డీసీ తిమ్మప్ప, క్లస్టర్ ఇంచార్జి పవన్, రాఘవేంద్ర, రఘు, శివ, ఆచారి, మేకల నరసింహ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు.

## భక్తజన సందోహం
## మధ్య మంత్రాలయంలో బంగారు పల్లకి ఉత్సవం



మంత్రాలయం,శివసూర్య, జూలై 4:మంత్రాలయం దక్షిణ కాశిగా విరాజిల్లుతున్న గురురాయల మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మృత్తికా బృందావనానికి బంగారు పల్లకి సేవ కన్నుల పండువగా జరిగింది.కార్యక్రమంలో భాగంగా మృత్తికా బృందావనాన్ని ముందుగా వెండి ఉయ్యాలలో ఉంచి ప్రత్యేక పూజలు, మంత్రపుష్పం, మంగళహారతులు అర్చకులు నిర్వహించారు. బంగారు పల్లకిని వారి గోత్రనామాలతో సంకల్పం చేసి, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాంగణమంతా అశేష భక్తజనం సమక్షంలో ఊరేగించారు. ఈ దివ్య దృశ్యాన్ని చూడడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో విజయం సాధించాలి.

- సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ .



కర్నూల్( స్పోర్ట్స్)శివసూర్య, జూలై 4: కర్నూలు నగర శివారులోని సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శనివారం నిర్వహించిన కర్నూల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ టెన్ని కాయట్ పోటీల ఎంపికల ప్రారంభోత్సవానికి అతిథిగా సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ హాజరయ్యారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం వారిని



ఉద్దేశించి ప్రసంగిస్తూ నిత్యం క్రీడలు సాధన చేయడం ద్వారా అద్భుత ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. మరో అతిథిగా హాజరైన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి.భూపతిరావు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతిభగల క్రీడాకారులకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వానిత అతిథి జి శ్రీధర్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ విద్యాసంస్థ లో చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆంటోనీ రాజ్ , జిల్లా విలువిద్య కార్యదర్శి నాగ రత్నమయ్య , జిల్లా కార్యదర్శి రమణ లతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పరుశ రాముడు, వెంకటలక్ష్మి , సురేష్ తదితరులు పాల్గొన్నరు.

## దేవాలయ నిర్మాణానికి రూ.51,000 విరాళం అందించిన టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్

గ్రామ ప్రజల ఘన సన్మానం



హెుళగుంద శివ సూర్య న్యూస్ జూలై 4 : మండలం పరిధిలోని ఎళ్ళార్తి గ్రామంలో నిర్మించనున్న శ్రీలక్ష్మమ్మ అవ్వ దేవాలయం నిర్మాణ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించాలని గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు ఈరోజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజల అభ్యర్థనను సానుకూలంగా స్వీకరించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, దేవాలయ నిర్మాణం వంటి పుణ్యకార్యానికి తన వంతు సహకారంగా రూ.51,000 నగదు విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గోవింద్ గౌడ్ గారు మాట్లాడుతూ, దేవాలయాలు కేవలం ప్రార్థనా మందిరాలు మాత్రమే కాదు మన సంస్కృతి సంప్రదాయాలు ఆధ్యాత్మిక విలువలకు నిలయాలు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధి కూడా సమానంగా ఉండాలి. ప్రజలు చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి. శ్రీలక్ష్మమ్మ అవ్వ ఆశీస్సులతో ఈ దేవాలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై గ్రామ ప్రజలకు శుభాలు కలగాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ సహాయానికి కృతజ్ఞతగా ఎళ్ళార్తి గ్రామ ప్రజలు సర్దార్ రాజశేఖర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, శేషి రెడ్డి ఆధ్వర్యంలో ఈబీజీ గోవింద్ గౌడ్ గారిని పూలహారం, శాలువాతో ఘనంగా సన్మానించి తమ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా, పేద ప్రజలకు అండగా నిలుస్తూ, విద్య, వైద్యం, సామాజిక సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించే దాతృత్వ గుణం కలిగిన నాయకుడు ఈబీజీ గోవింద్ గౌడ్ గారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాగేష్, మహేష్, మహాదేవ, శశికుమార్, బసవ తదితరులు పాల్గొన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, ప్రతి మంచి కార్యక్రమానికి తన వంతు బాధ్యతగా సహకరిస్తూ ప్రజల అభిమానాన్ని, విశ్వాసాన్ని సంపాదించుకుంటున్నారు.

## కర్ణాటకలోని శ్రీ పుట్టరాజ స్వామి గవాయి మఠానికి అన్నదాన సేవ కోసం హెుళగుంద నుంచి 500 బియ్యం ప్యాకెట్ల పంపిణీ

అతిథిగా పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్



హెుళగుంద శివసూర్య న్యూస్: జులై 4 కర్ణాటక రాష్ట్రం గదగ్ పట్టణంలోని శ్రీ పుట్టరాజ స్వామి గవాయి మఠంలో నిర్వహించే మహా అన్నదాన కార్యక్రమం కోసం హెుళగుంద మండలం మరియు పరిసర గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో సేకరించిన 50 కిలోల చొప్పున 500 బియ్యం ప్యాకెట్లను రెండు లారీల ద్వారా గదగ్‌కు ఘనంగా పంపించారు.ఈ సేవా కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై లారీలను జెండా ఊపి ప్రారంభించారు. సమాజ సేవే నిజమైన దైవసేవ అనే భావనతో ఈ కార్యక్రమానికి తన వంతు సహకారంగా లారీల రవాణా ఖర్చుల కోసం రూ.16,000 ఆర్థిక సహాయం అందజేసి తన సేవాభావాన్ని మరోసారి చాటిచెప్పారు.ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్ గారు మాట్లాడుతూ, అన్నదానం మహాదానం అని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప పుణ్యకార్యం మరొకటి లేదని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.శ్రీ పుట్టరాజ స్వామి గవాయి మఠం తరఫున శ్రీ కలయ్య అజ్జ గారు ఈబీజీ గోవింద్ గౌడ్ గారి సేవాభావాన్ని అభినందిస్తూ, వారి కుటుంబంపై శ్రీ పుట్టరాజ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ప్రసాదించాలని ప్రత్యేకంగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం హెుళగుంద ప్రాంత ప్రజల సేవా స్ఫూర్తికి, దాతృత్వానికి, భక్తికి నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో యు. కడసిద్దప్ప గారు, మంజునాథ్ గారు, జీర వీరేష్ గారు, చంద్రప్ప గారు, ద్వారక గారు, సురేష్ గారు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు, గ్రామ పెద్దలు మరియు సేవాభావం కలిగిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ పుట్టరాజ స్వామి గవాయి మఠం అన్నదాన కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

## అల్ హిదాయా హిఫ్జుల్ ఖురాన్ అకాడమీ మదరసా ప్రారంభోత్సవానికి టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారికి ఘన ఆహ్వానం



హెుళగుంద శివ సూర్య న్యూస్ జూలై 4 : షంషుద్దీన్ సఖాఫీ హాఫీజ్ గారు మరియు దూదేకుల నాయకుల ఆధ్వర్యంలో, రేపు (05వ తేదీ) జరగనున్న అల్ హిదాయా హిఫ్జుల్ ఖురాన్ అకాడమీ మదరసా ఘన ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారిని, టీడీపీ యువ నాయకులు ఈబీజీ రాజేంద్ర గౌడ్ గారిని, అలాగే టీడీపీ మైనారిటీ మండల అధ్యక్షులు ముల్లా మొయిన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారులి.ఈ సందర్భంగా మదరసా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం. హుస్సేన్ పీరా గారు, కె.పీ. హుస్సేన్ పీరా గారు, సులేమాన్ సాబ్, బడే సాబ్, సాయిబేష్, బాబానా, సిద్ధిక్ సాబ్, పీరన్న తదితర దూదేకుల నాయకులు పాల్గొన్నారు.

## మక్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్

నారాయణపేట జిల్లా మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు .మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మక్తల్, మాగనూర్, కృష్ణ, నర్వ, ఊట్కూర్ మండలాలతో పాటు మక్తల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులను పార్టీ అధిష్టానం ప్రకటించింది .మక్తల్ పట్టణ అధ్యక్షుడిగా బోయ రవికుమార్ ను కొనసాగిస్తూ మరోసారి అవకాశం కల్పించారు. నర్వ మండల అధ్యక్షుడిగా బీసం చెన్నయ్య సాగర్ ను మరోసారి కొనసాగిస్తూ అవకాశం కల్పించారు.ఊట్కూర్ మండల అధ్యక్షుడిగా మాజీ జెడ్పిటిసి సూర్య ప్రకాష్ రెడ్డి, మాగనూరు మండల అధ్యక్షుడిగా పారేవుల శివరాంరెడ్డి, కృష్ణా మండల అధ్యక్షుడిగా మాలిపటేల్ విజయ్ గౌడ్ లను నియమించగా మక్తల్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్ ను నియమించారు. మక్తల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ప్రస్తుతం గుడిగండ్ల గ్రామ సర్పంచ్ గా కొనసాగుతుండగా గతంలో ఎంపీటీసీ సభ్యుడిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ తనను మక్తల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీచేసింది అన్నారు. తన నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు పాటుపడతానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక నాయకులకు శ్రీనివాస్ గౌడ్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అమరత్వానికి ఘన నివాళి అర్పించిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

శుక్రవారంతెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, వీరయోధుడు దొడ్డి కొమరయ్య సేవలు, ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కొనియాడారుదొడ్డి కొమరయ్య వర్ధంతి పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. నిజాం నవాబుల నిరంకుశత్వానికి, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చూపిన సాహసం అజరామరమైనదన్నారునాడు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి గుండాల ఆగడాలను ఎదిరించి, ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన కొమరయ్య త్యాగం.. యావత్ తెలంగాణ సమాజంలో విప్లవ స్ఫూర్తిని రగిల్చిందని గుర్తుచేశారుఆయన చిందించిన రక్తపు బొట్టే తదనంతర పోరాటాలకు ఇంధనంగా మారిందని మననం చేసుకున్నారుకొమరయ్య ఆశయ సాధన కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం మనమంతా పునరంకితం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారునాటి పోరాట యోధుల ఆశయాలకు అనుగుణంగానే నేడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన పేర్కొన్నారుకార్యక్రమంలో వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సర్పంచ్ వాల్యానాయక్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , నాయకులు ఎత్తం రవి, జనార్దన్ పాపిరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దమ్మపేటకు సబ్ కోర్టు మంజూరు చేయాలని హైకోర్టు న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ వినతి

: దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్ అధ్యక్షతన గురువారం కొత్తగూడెం జిల్లా కోర్టుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస్ రావు ని బార్ సభ్యులుమర్యాదపూర్వకంగా కలిసి చిరు సన్మానం చేశారు.ఈ సందర్భంగా దమ్మపేట ప్రాంత ప్రజల సౌకర్యార్థం నూతనంగా సబ్ కోర్టును మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం దమ్మపేట కోర్టులో సిబ్బంది తీవ్ర కొరత ఉండటంతో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, త్వరగా అవసరమైన సిబ్బందిని నియమించాలని అభ్యర్థించారు.అలాగే దమ్మపేట కోర్టు ఆవరణలో న్యాయదేవత విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని మరో వినతిపత్రం సమర్పించారు.వారి వినతులన్నీ సానుకూలంగా పరిశీలిస్తామని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస్ రావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్రబాబు, ట్రెజరర్ తామ బాలరాజు, స్పోర్ట్స్ సెక్రటరీ తిర్నాటి సంజయ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ నల్లపు ఉదయ్ కుమార్, ఈసీ మెంబర్ గద్దల అప్పారావు, మహిళా న్యాయవాది కాలం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## రూ.89 లక్షల గంజాయి పట్టివేత - ఒడిశా నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పోలీసుల దాడి

: ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సత్తుపల్లి పోలీసులు భారీ గంజాయి రవాణాను అడ్డుకున్నారు. సుమారు రూ.89.13 లక్షల విలువైన 166 కిలోల 360 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ఒక నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కుతరలించారు.ఒడిశా నుంచి హైదరాబాద్‌కు కారులో గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో ఈగల్ టీమ్, సత్తుపల్లి పోలీసు సిబ్బంది సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఎటియోస్ కారును తనిఖీ చేయగా, అందులో 80 ప్యాకెట్లలో దాచిపెట్టిన 166.360 కిలోల గంజాయి లభ్యమైంది.ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రభీన్ భాత్రా(ఏ–1)ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి గంజాయితో పాటు ఒక టయోటా ఎటియోస్ కారు, మొబైల్ ఫోన్, రూ.500 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.పోలీసుల విచారణలో ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తే రూ.10 వేల పారితోషికం ఇస్తామని మరో నిందితుడు చెప్పడంతో ఈ రవాణాకు ఒప్పుకున్నట్లు వెల్లడైంది. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలుచేపట్టాయి.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టం కింద కూడా కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. గంజాయికి సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు తగిన రివార్డు కూడా అందజేస్తామని తెలిపారు.

## దమ్మపేటలో దొడ్డి కొమరయ్య వర్ధంతి - భూస్వామ్య వ్యవస్థపై పోరాడి ప్రాణాలు అర్పించారు: మురహరి రఘు

ఆనాటి నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో విస్నూర్ దేశ్‌ముఖ్ గూండాల కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అమరుడయ్యారని, ఆయన మరణమే తెలంగాణ అంతటా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన వీరోచిత సాయుధ రైతాంగ పోరాటానికి అగ్గి రాజేసిందని సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు అన్నారు.శనివారం సీఐటీయూ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థను కూల్చడం కోసం, దోపిడి పీడనలు లేని సమాజం కోసం జరుగుతున్న పోరాటంలో దొడ్డి కొమరయ్య నాయకత్వం వహించి ముందుండి పోరాడి ప్రాణాలు అర్పించారని అన్నారు. అందుకే కొమరయ్య బలిదానం అజరామరమని కొనియాడారు.ఈ పోరాట ఫలితంగా వేలాది గ్రామాలు భూస్వాముల పాలన నుండి విముక్తి చెందాయని, పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, వెట్టి చాకిరీ నుండి ప్రజలు విముక్తి పొందారని తెలిపారు.

